# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118



**Dr. KARRI SUDHA,**
*M.A., M.Phil., Ph.D., SLET*
**PRINCIPAL**

Our college community is built on the foundation of excellence, integrity, and compassion, and I am proud to lead such a dedicated and talented team. Our aim is to provide a world-class education that empowers students to reach their full potential, fosters a love of learning, and prepares them for success in an ever-changing world. I am committed to ensuring that our college remains a place where students feel safe, supported, and inspired to learn.

## *Facilities available in the College*

***VIRTUAL CLASS ROOM***



***CC CAMERA'S***



***LIBRARY***



***COMPUTER LAB***



***R.O. WATER PLANT***



***PLAY GROUND***



***NATIONAL SERVICE SCHEME***



***SKILL DEVELOPMENT HUB***



# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118



SEPTEMBER -2026

NEWS LETTER


| S.NO | Name of the Event | DATE | PAGE NUMBER |
|---|---|---|---|
| 1 | TEACHER'S DAY CELEBRATIONS | 05-09-2026 | 2 |
| 2 | NEW SOFASET TO PRINCIPAL'S CHAMBER | 10-09-2026 | 3 |
| 3 | ALUMNI MEETING | 15-09-2026 | 4 |
| 4 | OZONE DAY CELEBRATIONS | 16-09-2026 | 5 |
| 5 | SWARNANDHRA-SWACHHANDHRA | 19-09-2026 | 6 |
| 6 | HINDI DIWAS | 21-09-2026 | 7 |
| 7 | NSS DAY CELEBRATIONS | 24-09-2026 | 8 |
| 8 | ALBENDOZOL TABLETS DISTUBUTION | 25-09-2026 | 9 |
| 9 | MRO CONDUCTS ELECTORAL AWARENESS SESSION FOR STUDENTS | 26-09-2026 | 10 |
| 10 | UNIVERSITY TEAM SELECTIONS BADMINTON 2026-27 | 28-09-2026 | 11 |
| 11 | INDUCTION PROGRAMME FOR FIRST YEAR- STUDENT'S | 28-09-2026 | 12 |

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## TEACHER'S DAY CELEBRATIONS








సాక్షి

కొయ్యూరు: మహిళా డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

కొయ్యూరు: మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కె.సుధ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు గురువులను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ కె.వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో పలువురు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. వారి సేవలను కొనియాడారు. హెచ్ఎం గణేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో వివిధ పాఠశాలలో

06/09/2026 | Paderu | Page : 9

Source : https://epaper.sakshi.com/



ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్

తెలుగు దినపత్రిక

Sun Sep 06 2026

https://www.netideccan.com

వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. మహిళలు

### మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**కొయ్యూరు డెక్కన్ న్యూస్**: అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు.ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి విలువలను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థినులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధను ఘనంగా సన్మానించి, తమ గౌరవాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

కొయ్యూరు స్ఫూర్తి న్యూస్, సెప్టెంబర్ 5:

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యతగా భావించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు నైతిక విలువలను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధను విద్యార్థినులు ఘనంగా సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

Government Degree College for Women, Marripalem, ASR District, celebrated Teachers' Day with great enthusiasm on 5th September to honour teachers and commemorate the birth anniversary of Dr. Sarvepalli Radhakrishnan, the former President of India and a great teacher and philosopher. The programme was organised with the active participation of the Principal, Dr. K. Sudha, Vice-Principal Dr.Y. Venkata Lakshmi, all the faculty members, and students of the college. On this occasion, the Principal highlighted the importance of Teachers' Day and appreciated the valuable role of teachers in shaping the future of students. She encouraged students to respect their teachers, develop good values, and strive for academic excellence. The faculty members shared their thoughts on the noble profession of teaching and its contribution to society. The students expressed their gratitude and respect towards their teachers through their active participation in the celebrations. The programme concluded on a joyful note, reflecting the strong bond between teachers and students. The celebration was a memorable occasion that recognised the dedication and commitment of teachers in nurturing young minds and building a better society.

05-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## NEW SOFASET TO PRINCIPAL’S CHAMBER












**New Sofa Set and Teapai Added to the Principal’s Chamber**

A new sofa set and a Teapai were procured and placed in the Principal’s Chamber of Government Degree College, Marripalem, for official purposes. The new additions enhance the appearance and functionality of the chamber and provide a comfortable and dignified setting for official meetings, discussions, and interactions with staff and visitors. The initiative reflects the college’s commitment to maintaining a professional and welcoming environment for the smooth conduct of administrative activities. The new arrangements were appreciated by the college staff and add to the overall ambience of the Principal’s Chamber.

10-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## ALUMNI MEETING










An Alumni Meeting was conducted at Government Degree College for Women, Marripalem, ASR District, with the aim of strengthening the relationship between the college and its former students. The meeting was attended by Dr. K. Sudha, Principal, Dr. Venkata Lakshmi, Vice Principal, and Dr. Mery Pushpa, English Faculty, along with the alumni and students of the college. The Principal and Vice Principal interacted with the alumni and students and encouraged them to actively participate in the development of the college. The faculty members motivated the students to make the best use of the opportunities available to them, work hard, develop confidence and skills, and achieve success in their personal and professional lives. The alumni were also encouraged to maintain a strong connection with their alma mater and contribute to the growth and progress of the institution. The meeting provided an inspiring platform for interaction, sharing experiences, and motivating the students to dream big, work sincerely, and become successful and responsible citizens. The programme concluded on a positive note with a renewed commitment to strengthening the bond between the college, its alumni, and the present generation of students.

15-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## OZONE DAY CELEBRATIONS












సాక్షి

### ఓజోన్ పొరను రక్షిస్తేనే మానవాళి మనుగడ

మర్రిపాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సుధ

కొయ్యూరు: క్షీణిస్తున్న ఓజోన్ పొరను పరిరక్షించుకుంటేనే మానవాళి ఆరోగ్యంగా ఉంటుందని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సుధ స్పష్టం చేశారు. కళాశాలలో బుధవారం 'ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. హానికర వాయు ఉద్గారాల కారణంగా ఓజోన్ పొర తీవ్రంగా క్షీణిస్తోందన్నారు. ఫలితంగా సూర్యుడి నుంచి వచ్చే ప్రమాదకర అతినీలలోహిత కిరణాల నుంచి భూమి రక్షణ కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా క్లోరోఫ్లోరో కార్బన్ల విడుదల వల్లే ఓజోన్ రంధ్రాలు ఏర్పడుతున్నాయని వివరించారు. వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు శేఖర్ మాట్లాడుతూ.. 1994లో ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 16ను 'ప్రపంచ ఓజోన్ దినోత్సవం'గా ప్రకటించిందని, 1995 నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి, జువాలజీ అధ్యాపకురాలు శ్రీవల్లి, గణిత శాస్త్ర అధ్యాపకురాలు శ్రావణితో పాటు అధ్యాపకులు మేరిపుష్ప, రమణమ్మ, ప్రశాంతి, ధారామణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుధ

17/09/2026 | Paderu | Page : 9
Source : https://epaper.sakshi.com/



ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్
తెలుగు దినపత్రిక
Thu Sep 17 2026
https://www.netideccan.com

### ప్రపంచ ఓజోన్ దినోత్సవం నిర్వహణ

కొయ్యూరు డెక్కన్ న్యూస్: అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఓజోన్ పొర ప్రాముఖ్యత, దాని పరిరక్షణపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కె. సుధ మాట్లాడుతూ ఓజోన్ పొర సూర్యుని నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి భూమిని రక్షిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా. వై. వెంకటలక్ష్మి మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జువాలజీ శాస్త్ర ఉపన్యాసకురాలు ఈ. శ్రీవల్లి మాట్లాడుతూ ఓజోన్ పొర భూమిపై జీవరాశుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, ఓజోన్ పొరను దెబ్బతీసే పదార్థాల వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థినులకు సూచించారు. గణితశాస్త్ర అధ్యాపకురాలు బి. శ్రావణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కాలుష్యాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని విద్యార్థినులకు సూచించారు. వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు బి. శేఖర్ మాట్లాడుతూ ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న ఎందుకు జరుపుకుంటామో విద్యార్థినులకు వివరించారు. 1987 సెప్టెంబర్ 16న ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థాలపై మాంట్రియల్ ప్రోటోకాల్ ఆమోదించబడిన సందర్భంగా, 1994లో ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 16ను ప్రపంచ ఓజోన్ దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. 1995 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. ఓజోన్ పొరను రక్షించడం ద్వారా మానవ ఆరోగ్యం, పర్యావరణం మరియు భవిష్యత్ తరాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. మేరీ పుష్ప, ఎల్. రమణమ్మ, వి. ప్రశాంతి, కె. దారమని, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

World Ozone Day was observed at the Government Women’s Degree College, Marripalem, in Koyyuru Mandal. On this occasion, College Principal **Dr. K. Sudha** created awareness among the students about the importance of the ozone layer and the need for its protection. Speaking on the occasion, she explained that the ozone layer protects the Earth from the harmful ultraviolet (UV) rays coming from the Sun. She stated that protecting the environment is the responsibility of every individual. Vice-Principal **Dr. Y. Venkatalakshmi** advised everyone to reduce pollution and make collective efforts to protect the environment. Faculty members including **E. Sridevi**, Lecturer in Zoology; **B. Ravani**, Lecturer in Mathematics; **B. Sekhar**, Lecturer in Commerce; **G. Mary Pushpa, L. Ramanamma, V. Prashanthi, and K. Dharamani** participated in the programme.

16-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## SWARNANDHRA-SWACHHANDHRA






విశాలాంధ్ర

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర – కొయ్యూరు: కొయ్యూరు మండలం మర్రిపాలెంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ మాట్లాడుతూ పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ...

20/09/2026 | Alluri-Parvathipuram | Page : 2
Source : https://epaper.visalaandhra.com/



జ్యోతి — 20-Sep-2026 Jyothi Uttarandhra Page 5

### స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజం

మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కొయ్యూరు జ్యోతి న్యూస్.

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంపరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అన్నారు. మర్రిపాలెంలోని కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ...



ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్ తెలుగు దినపత్రిక

Sun Sep 20 2026
https://netideccan.com

### స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజం

మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

As part of the Swachh Andhra – Swarna Andhra initiative, a cleanliness and awareness programme was conducted at Government Degree College for Women, Marripalem. The programme focused on maintaining a clean, hygienic and plastic-free campus. The Principal, Dr. Karri Sudha, addressed the gathering and highlighted the harmful effects of plastic usage and the importance of adopting responsible waste-management practices. The faculty, non-teaching staff and students actively participated in cleaning the campus, classrooms and laboratories. A pledge was also administered to encourage everyone to maintain cleanliness, minimize the use of plastics and contribute towards a clean and sustainable environment. The programme was coordinated by Dr. D. Ch. Rajubabu, SASA Coordinator, with the active participation of students, teaching and non-teaching staff.

19-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## HINDI DIWAS



ఈనాడు
epaper.eenadu.net

### ముగిసిన హిందీ దివస్ వారోత్సవాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈనెల 14 నుంచి 21 హిందీ వారోత్సవాలు కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధ మాట్లాడుతూ హిందీకి భారతదేశంలో ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థినులంతా హిందీ భాష నేర్చుకోవడంతోపాటు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు బి.శ్రావణి, బి.శేఖర్, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుధ



విశాలాంధ్ర

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ వారోత్సవాలు

విశాలాంధ్ర – కొయ్యూరు: కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 14 నుంచి 21వ తేదీ వరకు హిందీ దివస్ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుధా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ భారతదేశంలో హిందీ భాషకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని తెలిపారు. విద్యార్థిని లు హిందీ భాషను నేర్చుకోవడంతో పాటు దాని అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి మాట్లాడుతూ హిందీ భాష జాతీయ సమైక్యతకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు హిందీ భాషపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, గణిత శాస్త్ర అధ్యాపకురాలు బి. శ్రావణి, కామర్స్ అధ్యాపకులు బి. శేఖర్, విద్యార్థిని లు పాల్గొన్నారు.



23/09/2026 | Alluri-Parvathipuram | Page : 2
Source : https://epaper.visalaandhra.com/



జ్యోతి
www.jyothidaily.com

23-Sep-2026
Jyothi Uttarandhra
Page 5

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలో హిందీ దివస్ వారోత్సవాలు

కొయ్యూరు జ్యోతి న్యూస్

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండల్, డౌనూర్ పంచాయతీ, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలో సెప్టెంబర్ 14 నుంచి 21వ తేదీ వరకు హిందీ దివస్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ హిందీ భాషకు భారతదేశంలో ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని తెలిపారు. విద్యార్థులు హిందీ భాషను నేర్చుకోవడంతో పాటు దాని అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి మాట్లాడుతూ హిందీ భాష జాతీయ సమైక్యతకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు హిందీ భాషపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, గణిత శాస్త్ర అధ్యాపకురాలు బి. శ్రావణి, కామర్స్ అధ్యాపకులు బి. శేఖర్, మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

### ముగిసిన హిందీ భాష వారోత్సవాలు

కొయ్యూరు, సెప్టెంబర్ 22(ఆంధ్ర ప్రభ): హిందీ భాషను జాతీయ భాషగా భారత దేశంలో ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని విద్యార్థులు హిందీ భాషను నేర్చుకోవడంతోపాటు దాని అభివృద్ధికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధా అన్నారు. మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం వారం రోజులపాటు విద్యార్థులకు నిర్వహించిన హిందీ దివస్ వారోత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి కాలంలో స్థానిక భాషతోపాటు జాతీయ ప్రథమ భాషగా ఉన్న హిందీ నేర్చుకోవటంతో ఎంతో ప్రయోజనం ఉందన్నారు. హిందీ పూర్తిగా నేర్చగలిగితే అన్ని విధాలుగా ఉపయోగం కలగటమే కాక దేశంలో ఎక్కడకు వెళ్ళినా మనం సులు వుగా మెలగగలిగి నిత్య జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చునని ప్రిన్సిపాల్ సూచిం చారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ హిందీ భాషపై ఆసక్తి పెంచుకోవాల న్నారు. కళాశాల అధ్యాపకులు శ్రావణి, బి.శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

2026-09-23 | Visakhapatnam | Page 13
Source: epaper.prabhanews.com

The programm Government Women’s Degree College, Marripalem, in Koyyuru Mandal of Alluri District. The programme was condu Principal **Dr. Karri Sudha.** Vice-Principal **Dr. Y. Venkata Lakshmi**, and teching staff and non-teching staff was organized to create awareness about the importance of Hindi language and to encourage students to develop interest in Hindi literature and communication. Various activities such as **Hindi essay writing, speech, poetry recitation, quiz and other literary competitions** were conducted during the week. Students participated enthusiastically and showcased their talents. The celebrations concluded with a special programme where the winners of various competitions were appreciated and awarded prizes and certificates. The programme was informative, enjoyable and encouraged students to respect and promote the Hindi language.

21-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## NSS DAY CELEBRATIONS






విశాలాంధ్ర

### జాతీయ సేవా పథకం దినోత్సవ

విశాలాంధ్ర – కొయ్యూరు: కొయ్యూరు మండలం మర్రిపాలెం గవర్నమెంటు డిగ్రీ మహిళా జాతీయ సేవా పథకం దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుధా మాట్లాడుతూ ప్రతి సం సెప్టెంబర్ 24వ తేదీన జాతీయ సేవా పథకం దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఈ కార్య కళాశాల విద్యార్థిని లు వైస్ ప్రిన్సిపాల్ డా్. వెంకట లక్ష్మి, చీూ్రా.ా పుష్ప మరియు కళ అధ్యాపకులుఅందరి సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.



ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్

తెలుగు దినపత్రిక

Fri Sep 25 2026

https://netideccan.com

### మర్రిపాలెం మహిళా కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

**కొయ్యూరు డెక్కన్ న్యూస్:** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా" కర్రి సుధా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా" వై వెంకట లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుష్ప, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ప్రాధాన్యత, సమాజ సేవలో విద్యార్థుల పాత్ర, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కళాశాల అధ్యాపకులు సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సిబ్బంది అందరూ సహకరించారు.



విశాలాంధ్ర

### జాతీయ సేవా పథకం దినోత్సవం

విశాలాంధ్ర - కొయ్యూరు: కొయ్యూరు మండలం మర్రిపాలెం గవర్నమెంటు డిగ్రీ మహిళా కళాశాల లో జాతీయ సేవా పథకం దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుధా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24వ తేదీన జాతీయ సేవా పథకం దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని లు వైస్ ప్రిన్సిపాల్ డా్. వెంకట లక్ష్మి, చీూ్రా.ా పుష్ప మరియు కళాశాల అధ్యాపకులుఅందరి సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.



జ్యోతి

25-Sep-2026
Jyothi Uttarandhra
Page 13

కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

### మర్రిపాలెం మహిళా కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

కొయ్యూరు జ్యోతి న్యూస్.

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కర్రి సుధా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. వై. వెంకట లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి పుష్ప, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ప్రాధాన్యత, సమాజ సేవలో విద్యార్థుల పాత్ర, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కళాశాల అధ్యాపకులు సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సిబ్బంది అందరూ సహకరించారు.

NSS Day celebrations were held in a grand manner on Thursday at Government Women's Degree College, Marripalem, in Koyyuru Mandal of Alluri District. The programme was conducted under the leadership of the College Principal, **Dr. Kari Sudha**. Vice-Principal **Dr. Y. Venkata Lakshmi**, NSS Programme Officer **Smt. Pushpa**, teaching and non-teaching staff, and students participated in the programme. On this occasion, awareness was created among the students about the importance of NSS service activities, the role of students in community service, and their social responsibility. The college faculty advised the students to actively participate in NSS programmes and contribute to the development of society. The college faculty and NSS members extended their cooperation in making the programme a success.

24-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## ALBENDOZOL TABLETS DISTRIBUTION






విశాలాంధ్ర

బాలికలు,పాల్గొనడం జరిగింది.

**మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం**

విశాలాంధ్ర - కొయ్యూరు: మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్. వైద్య సిబ్బంది మాట్లాడుతూ 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మధ్యాహ్న భోజనం అనంతరం నులిపురుగుల నివారణ మాత్రలను అందించారు. నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యతో పాటు రక్తహీనతను నివారించడంలో సహాయ పడుతుందని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్కరూ చేతులను సబ్బుతో శుభ్రంగా చేసుకోవాలన్నారు . జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంల ఎంపీహెచ్వో వి. సత్యరాజు, ఖఅఎ సీహెచ్. నాగరత్నం, ఆశా వర్కర్ డి. నీలవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రానజ) డౌనూరు సిబ్బందితో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్

తెలుగు దినపత్రిక

Sat Sep 26 2026

https://netideccan.com

**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం**

కొయ్యూరు డెక్కన్ న్యూస్ : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం (ఎన్ డి డి) నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మధ్యాహ్న భోజనం అనంతరం నులిపురుగుల నివారణ మాత్రలను అందించారు. నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగుల సమస్యతో పాటు రక్తహీనతను నివారించడంలో సహాయ పడుతుందని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్కరూ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వి.సత్యరాజు, ఏఎన్ఎం సీహెచ్. నాగరత్నం, ఆశ డి. నీలవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డౌనూరు సిబ్బందితో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.



18 విశాఖపట్నం

**కొయ్యూరులో నులిపురుగుల దినోత్సవం**

కొయ్యూరు, సెప్టెంబర్ 25(ఆంధ్రప్రభ): కొయ్యూరు మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ ములిపురుగు దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా ఆధ్వర్యంలో ఈ నులిపురుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మధ్యాహ్న భోజనం అనంతరం ఈ నులిపురుగుల నివారణ మాత్రలను తీసుకోవటం ద్వారా దీర్ఘకాలంగా బాధపడుతున్న సమస్యతో పాటు రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుందని ఆరోగ్య విభాగం ఎం పి హెచ్ ఈ ఓ సత్తిరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోజు భోజనం ముందు తమ చేతులను సబ్బు తో శుభ్రం చేసుకోవాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ వి.సత్తిరాజు , ఏఎన్ఎంసిహెచ్ నాగరత్నం, ఆశ వర్కర్ నీలవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డౌనూరు సిబ్బంది తో పాటు డిగ్రీ కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



సాక్షి

**డీవార్మింగ్‌తో బాలబాలికల ఆరోగ్యం**

26/09/2026 | Paderu | Page : 9

Source : https://epaper.sakshi.com/

The NSS Unit of Government Degree College, Marripalem, organized an awareness and deworming programme for students as part of the National Deworming Day initiative. On the occasion, **Albendazole tablets were distributed to the students** in the presence of the hospital medical staff and the College Principal, **Dr. K. Sudha**. The programme aimed to create awareness among students about the importance of deworming, personal hygiene, sanitation, and maintaining good health. The medical staff explained the importance of taking deworming medication at the prescribed time and following proper hygiene practices to prevent worm infections. The **NSS Unit Coordinators and students** actively participated in the programme. The College Principal appreciated the efforts of the medical staff and NSS volunteers in promoting health awareness among students. The programme concluded with a message encouraging students to maintain cleanliness, follow healthy habits, and spread awareness about preventive healthcare in the community.

25-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## MRO'S- ELECTORAL AWARENESS SESSION FOR STUDENTS









ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్

తెలుగు దినపత్రిక

Sun Sep 27 2026

https://netideccan.com

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి



వార్త

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి : డిఎల్‌పిఓ కుమార్ పిలుపు



పెన్ పవర్

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి...!



భారత్

BHARAT REPORTER

Bharat Reporter - 27 Sep 2026

Wanted Reporters:7668886666

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

Every student should consider education as their first priority and work hard to achieve their goals, said Koyyuru Mandal Special Officer **P. S. Kumar**. He stated that students should make use of the opportunities available through government schools and colleges. The programme was organized at the Government Girls' Degree College, Koyyuru, to create awareness among students about various educational and career opportunities. **Principal Dr. K. Sudha** addressed the students and emphasized the importance of education and career planning. Speaking on the occasion, Mandal Special Officer **P. S. Kumar** said that students should focus on their studies and work towards building a bright future. He advised them to make proper use of the facilities and opportunities provided by the government. The programme was attended by **MEO J. V. Prasad, Tahsildar Prasadaravu, B.Ed. V. Kumar**, and other staff members.

26-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

# UNIVERSITY TEAM SELECTIONS BADMINTON 2026-27









Students from Government Degree College for Women actively participated in the Inter-Collegiate Competitions & University Team Selections for the academic year 2026-27, organized by the Department of Physical Education & Sports Sciences, Andhra University. The event took place on 28th September 2026 at Mrs. A.V.N. College, Visakhapatnam. Our institution was represented in the Badminton (Women) category by the following students: Miss V. Priyanka – III B.Sc., (Physics Major) Miss P. Durga Prashanthi – II B.Sc ., (Physics Major) The students participated under the constant encouragement, guidance, and mentorship of Dr. K. Sudha, Principal Mrs. L. Ramanamma, Physical Director. The participants showcased commendable sportsmanship, determination, and technical skills during the selections. Participation in such university-level platforms highlights the institution's commitment to encouraging women in sports alongside academic achievements. The Principal and faculty extend their appreciation to the athletes and wish them continued success in upcoming tournaments.

28-09-2026

# GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

Marripalem, Koyyuru Mandal, Alluri Sitaramaraju-531118

## INDUCTION PROGRAMME FOR FIRST YEAR-STUDENT'S









ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్

తెలుగు దినపత్రిక

Tue Sep 29 2026

https://netideccan.com

**నూతన విద్యార్థినులకు దీక్షా ఆరంభ కార్యక్రమం**

కొయ్యూరు డెక్కన్ న్యూస్ : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థినులకు దీక్షా ఆరంభ (ఇండక్షన్) కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి, అధ్యాపకులు, నూతన విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ నూతన విద్యార్థినులకు కళాశాల తరపున ఆత్మీయ స్వాగతం పలికారు. కళాశాలలో లభించే విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.విద్యతో పాటు వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మెరుగైన అవకాశాలనుఅందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థినులకు కళాశాల విద్యా విధానం, నియమ నిబంధనలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలపై అధ్యాపకులు అవగాహన కల్పించారు. నూతన విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అధ్యాపకులు సూచించారు.



ఈనాడు

epaper.eenadu.net

**క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు..**

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుధ

కొయ్యూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులంతా క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సుధ అన్నారు. నూతనంగా చేరిన విద్యార్థినులకు కళాశాల తరఫున సోమవారం స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యతోపాటు వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. కళాశాల విద్యా విధానం, నియమ నిబంధనలు వివరించారు. వైస్ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

Date : 29/09/2026 EditionName : ANDHRA PRADESH( ALLURI SEETARAMARAJU ) PageNo : 02



సాక్షి

**క్రమశిక్షణతో చదివితే విజయం సొంతం**

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

కొయ్యూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని సాధన చేయాలని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధ అన్నారు. కళాశాలలో సోమవారం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివితే విజయాలు పొందవచ్చన్నారు. విద్యార్థులకు కళాశాలలో విద్యా విధానం, నియమ నిబంధనలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

29/09/2026 | Paderu | Page : 11
Source : https://epaper.sakshi.com/

An Induction Programme was conducted for the first-year students at Government Degree College (GDC), Marripalem. The programme was organized to welcome the newly admitted students and help them become familiar with the college environment. The Principal of the College, Dr. K. Sudha, the Vice-Principal, Dr. Y. Venkata Lakshmi, and all the teaching and non-teaching staff members participated in the programme. The Principal and Vice-Principal addressed the students and encouraged them to make use of the opportunities available in the college. The staff members also guided the students about academics, discipline, college activities, and the importance of active participation. The students were encouraged to share their opinions, interests, and experiences. The programme provided an opportunity for the students to interact with the faculty members and develop confidence. The Induction Programme was conducted in a friendly and encouraging atmosphere and marked a positive beginning for the first-year students at GDC Marripalem.

28-09-2026